తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం | 25 ఫిబ్రవరి 2025
పేజీలు : 08

# హడలెత్తిస్తున్న... కంకర రోడ్డు

## బీటీ రోడ్డు వేసేందుకు కంకర పరిచారు..
## రోడ్డు వేయడం మర్చిపోయారు

- దుద్యాల స్టేజ్ నుండి హకీంపేట్ వరకు
- దుద్యాల నుండి అల్లిఖాన్ పల్లి వరకు
- దుమ్ము ధూళితో వాహనదారుల ఇక్కట్లు

**బొంరాస్ పేట,ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** దుద్యాల మండలంలో బీటీ రోడ్లు వేసేందుకు జరుగుతున్న పనులు నత్తనడకగా కొనసాగుతున్నాయి. దుద్యాల స్టేజి నుండి హకీంపేట్ వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా దాదాపు పది కిలోమీటర్ల మేర రోడ్డుపై కంకర పరిచారు.మూడు నెలలు గడుస్తున్న పనులు ముందుకు సాగడం లేదు.మరోవైపు దుద్యాల గ్రామం నుండి అల్లిఖాన్ పల్లి వరకు బీటీ రోడ్డు వేసేందుకు కంకర పరిచి అర్ధాంతరంగా పనులు నిలిపివేసి వదిలేయడంతో ద్విచక్ర వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం పదుల సంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగే రోడ్డుపై కంకర పరిచి వదిలివేయడంతో భారీ వాహనాల రాకతో దుమ్ము,ధూళి లేస్తుంది.పలుమార్లు ద్విచక్ర వాహనదారులు జారిపడ్డ సంఘటనలు చోటు చేసుకున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బీటీ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దుద్యాల స్టేజి నుండి హకీంపేట్ వరకు దుద్యాల నుండి అల్లిఖాన్పల్లి వరకు అర్ధాంతరంగా నిలిచిపోయిన బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి రవాణా సౌకర్యం మెరుగుపరచాలి.
- బుస్స చంద్రయ్య సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు







జర్నలిస్టుల ప్రతి సమస్యనూ
## వెంటనే పరిష్కరించాలి

- అర్హులైన పాత్రికేయులకు ఇండ్ల స్థలాలివ్వాలి
- ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో పనిచేసేలా ఆరోగ్య కార్డులివ్వాలి
- హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట హెచ్ యూజే నిరసన

ప్రమాద ఘంటిక..
## విద్యుత్తు స్థంభం

### రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలకు గురవుతున్న వాహన చోదకులు



లోపలి పేజీలో

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన
## హామీలను అమలు చేయాలి

- ఎన్నికల ముందు దళితులకు ఇచ్చిన హామీ. అంబేద్కర్ అభయహస్తం ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షలు ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్



## ఉపాధి హామీ పనులపై కొరవడిన పర్యవేక్షణ

### వేధిస్తున్న సిబ్బంది కొరత

- గ్రామపంచాయతీలు 47 ఫీల్డ్ అసిస్టెంట్లు 15 మంది,టెక్నికల్ అసిస్టెంట్లు నలుగురు
- పని భారంతో సతమతమవుతున్న టిఏఎఫ్‌ఏ కార్యదర్శులు
- నేటికీ మండల కేంద్రం, నూతన గ్రామపంచాయతీలకు ఎఫ్‌ఏలు లేరు

కేంద్ర ప్రభుత్వం గతంలో వలసలను గ్రామీణ ప్రాంతాల్లో తగ్గించడానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఉపాధి హామీలో జరుగుతున్న పనులను పర్యవేక్షించేందుకు సిబ్బంది కొరత వేధిస్తోంది. ఉమ్మడి మండలంలో మొత్తం 47 గ్రామపంచాయతీలకు మొత్తం 16 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారు.



లోపలి పేజీలో

## ఏసీబీ వలలో అవినీతి బిల్ కలెక్టర్ అసిస్టెంట్ ఉద్యోగి



# సమాజంలో మానవ అక్రమ రవాణా, బానిసత్వాన్ని నిర్మూలించాలి

**కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, ఎమ్మార్వో అశోక్ కుమార్**



**కీసర, ఫిబ్రవరి 24(జనంసాక్షి):** వెట్టి చాకిరి పై అవగాహన కోసం ఎన్జీఓ దివ్య దిశ సిబ్బందితో కలిసి సోమవారం రోజున వారి కార్యాలయాల్లో పోస్టర్ విడుదల చేసిన కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, ఎమ్మార్వో అశోక్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మానవ అక్రమ రవాణా, బానిసత్వాన్ని నిర్మూలించాలని, అందుకు ప్రజలు ముందుకు వచ్చి రెవెన్యూ అధికారులకు, ఎన్జీవో దివ్య దిశకు సహాయం చేయాలని కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, ఎమ్మార్వో అశోక్ కుమార్ కోరారు. వెట్టి చాకిరి సంబంధిత విషయాలను తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సామాజిక భూతాన్ని నిర్మూలించేందుకు అందరూ కలిసి పని చేయాల్సిన అవసరాన్ని వారు వివరించారు. చివరగా వెట్టి చాకిరిని నిర్మూలించేందుకు, బాధితులకు న్యాయం అందించేందుకు కట్టుబడి ఉన్నామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో, అర్ఐ విశ్వనాథ్, రెవెన్యూ సిబ్బంది జగదీష్, విజయ్ కుమార్, చిన్నీ కృష్ణన్, భాస్కర్, ఎన్జీవో సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

# కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- **వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ప్రారంభమైన బ్రహ్మోత్సవ వేడుకలు**



**కీసర,ఫిబ్రవరి 24(జనం సాక్షి):** భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం నిర్వహించిన మొదటి రోజు పూజ కార్యక్రమాలకు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.సోమవారం నుంచి వచ్చే నెల మార్చి 1వ తేదీ వరకు ఆరు రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పర్యవేక్షణలో జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజైన సోమవారం నాడు పూజ కార్యక్రమాలను వేదపండితులు మారుతి సత్యనారాయణశర్మ, గణపతిశర్మ, బాల్‌రాం శర్మ, మోత్కురి రవిశర్మలు ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనమము, ఋత్విక్ వరణం, అగ్ని ప్రతిష్టాపన భేరిపూజ, ధ్వజారోహణ, ద్వాత్రింశతి రాగాలాపన, హారతి,మంత్ర పుష్పం, పరాకస్తవం, తీర్థ ప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలను అత్యంత వైభోపేతంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ-పద్మ దంపతులు పాల్గొన్నారు. మొదటి రోజు పూజ కార్యక్రమం అనంతరం దేవస్థానానికి ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రదేశంలో ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ వేదపండితులతో కలిసి యాగశాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ యాగశాల్లో సోమవారం నుంచి వచ్చే నెల మార్చి 1వ తేదీ వరకు కీసరగుట్టలోని టీటీడీకి చెందిన వేద విద్యార్థులు వేద మంత్రోచ్ఛరణతో యాగ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్మాణ అధికారి సుధాకర్ రెడ్డి, ఫౌండర్ ట్రస్ట్ కుటుంబ సభ్యులు,ఆలయ పాలకమండలి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల నిపుణుల సభ్యులుగా

# చల్లా వంశీచంద్ రెడ్డి నియామకం

**ఘనంగా సన్మానించిన పిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్**



**కడ్తాల్ ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల నిపుణుల,సాధికారత బృంద సభ్యులుగా నియమితులైన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి,ని రాష్ట్ర పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడుగా ఉంటూ,రాహుల్ గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ,అధిష్టానం సూచన మేరకు పార్టీని దేశంలో అధికారంలోకి తీసుకురావడానికి తన శక్తివంచన లేకుండా శ్రమిస్తున్న చల్లా వంశీ చంద్ రెడ్డి,దేశంలో ఉన్న యువతకు నాయకులకు,ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,డిసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి,డిసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి,కడ్తాల్ మండల అధ్యక్షులు బిచ్యా నాయక్,తలకొండపల్లి మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,ఆమనగల్ మండల అధ్యక్షులు జగన్,చేగురు వెంకటేష్,ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,కడ్తాల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోస్,రవి,మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హీరా సింగ్,ఆమనగల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్,షాబుద్దీన్ ఆరిఫ్,తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో ఏబీవిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**ఓయూ ఫిబ్రవరి 24 (జనం సాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ సంబంధిత పి జీ,డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు తగ్గించాలని ఏబీవిపి ఆందోళన చేపట్టింది. పెంచిన ఫీజులకు నిరసనగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుంచి ఓయూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ అలివేలి రాజు, హైదరాబాద్ సిటీ సెక్రెటరీ పృథ్వీతేజ తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వాయర్ నీటి సామర్థ్యాన్ని పెంచాలని ఎమ్మెల్యే వినతి

**మల్కాజిగిరి,ఫిబ్రవరి24(జనంసాక్షి)** గౌతమ్‌నగర్ డివిజన్‌లోని అన్ని కాలనీలలో మంచినీటి సమస్యను మెరుగుపరచాలని కోరుతూ జలమండలి జిఎం అశోక్ రెడ్డిని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి వినతి పత్రం సమర్పించారు. వేసవి కాలం కాబట్టి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఇందుకోసం మహేంద్ర హిల్స్ లో ఉన్న రిజర్వాయర్ నుండి నీటి సరఫరా సామర్థ్యాన్ని పెంచి ఎక్కువసేపు నీళ్లు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఉపయోగంలో లేని బోర్లు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు ఆదేశాల జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరశురాం రెడ్డి పాల్గొన్నారు.



## బర్డ్‌ఫ్లూపై అవగాహనతో చికెన్ గుడ్లు పంపిణీ మేళా

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** బర్డ్ ఫ్లూపై అపోహ తొలగించడానికి బండ్లగూడ జాగీరు బండ్లగూడ మచాన్ పల్లి సొసైటీ నిర్వాకుడు రాజేందర్ రెడ్డి నిర్వహిస్తున్న "వెన్ కాబ్. అండ్ రెడ్డి చికెన్" సెంటర్‌లో ఫ్రీ చికెన్, ఫ్రీ గుడ్లు పంపిణీ మేళ ను చేపట్టారు. గత కొన్ని రోజులలుగా పౌల్ట్రీ కోళ్ళ మీద వస్తున్న బర్డ్‌ఫ్లూతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారని దీనికి అసలు కారణం మహారాష్ట్ర చత్తీస్గడ్, కొంత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోళ్లకు సోకిందని తెలంగాణలో కోళ్లకు ఎలాంటి బర్డ్స్ సోకకుండానే దుష్ప్రచారం చేస్తున్నారని దానిని నివృత్తి చేయడానికి ఫ్రీ చికెన్ ఫ్రై ను ప్రజలకు ఉచితంగా అందించామని ఆయన అన్నారు. తాజా చికెన్ ను 70 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతలో వేడి చేసి తింటే ఎలాంటి అనారోగ్య సమస్యలు దరి చేరవని డబ్ల్యూహెచ్ఓ ఆరోగ్య వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అందుకని ఇక నైనా ఎప్పటి లాగానే ప్రజలు ప్రోటీన్ అధికంగా ఉన్న చికెన్ కొనుగోలు చేయడానికి ఈ అవగాహన ఫ్రీ చికెన్ గుడ్లు పంపిణీ మేళాను నిర్వహించామన్నారు.

## ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలి




**చేవెళ్ల, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం తీసుకోవాలని శోభారాణి తెలిపారు. సోమవారం చేవెళ్ల మండల సమాఖ్య కార్యాలయంలో మహిళలకు జాతీయ పౌష్టిక ఆహారం, ఆరోగ్య వాష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని వారికి తెలిపారు. మహిళలు పౌష్టికారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యమని వారికీ సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య ఉద్యోగులు సుబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తుర్కయంజాల్ మున్సిపాలిటీలో

## ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వేగవంతం చేయండి

**- కమిషనర్ అమరేందర్ రెడ్డి**



**తుర్కయంజాల్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** మున్సిపాలిటీలో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల స్వీకరణపై రాగన్నగూడ వార్డు కార్యాలయంలో మున్సిపాలిటీ అధికారులకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీడీఎంఎ, కలెక్టర్ ఆదేశాల మేరకు టీపీవో, ఆర్వో, ఆర్ఐ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు దరఖాస్తుల స్వీకరణ గురించి శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. అధికారులు ఒకరినొకరు సమన్వయం చేసుకొని ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలనిసూచించారు. వీలైనన్ని ఎక్కువ దరఖాస్తులు పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీవో దినేష్ , ఆర్వో శ్రీనివాస్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ఐ వినయ్, అధికారులు సిబ్బంది తదులు పాల్గొన్నారు.

## విరబూసిన మోదుగ పువ్వులు



హోలీ పండుగ వస్తుందంటే చాలు అందరికీ గుర్తుకు వచ్చేది మోదుగు పూల అందాలు చూసి ప్రకృతి ప్రేమికులు మైమరిచిపోతున్నారు.ఈ దృశ్యం బొంరాస్ పేట మండలం ఏర్పుమళ్ల గ్రామం నుండి సీత్యానాయక్ తండాకు వెళ్లే దారిలో కనువిందు చేసింది.

-జనంసాక్షి, బొంరాస్ పేట

# జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారించండి

## జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం

**హయత్ నగర్, ఫిబ్రవరి 24 జనం సాక్షి :** జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్నగర్ సర్కిల్ కమిటీల ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య, వీరయ్యలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000, శానిటేటర్ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ఎఫ్ఏ లకు కనీస వేతనం 35000 చెల్లించి పర్మినెంట్ చెయ్యాలని, ఎండ తీవ్రత పెరిగినందున కార్మికులను ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకే పనిచేయించాలి, 60 ఏళ్ల వయసు పైబడి మరణించిన లేదా దీర్ఘకాల అనారోగ్యం కారణాల వలన హాజరుకాని సుమారు 3000 మంది కార్మికుల కుటుంబ సభ్యులకు వారి స్థానంలో తక్షణమే పని కల్పించాలని, 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, డబుల్ బెడ్రూమ్స్, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని. ప్రభుత్వ సంక్షేమ పథకాల లో జిహెచ్ఎంసి, మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. జిహెచ్ఎంసి వర్కర్లకు సబ్బులు, నూనె, కిట్లు, చెప్పులు, పోరకలు, దుస్తువులు ఇవ్వక మూడు సంవత్సరాలు గడుస్తున్నాయి ఇప్పటికైనా వెంటనే కార్మికులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తున్నారు. జిహెచ్ఎంసి పరిధిలో సుమారు 26,000 మంది పారిశుధ్యం కాంటాక్ట్ కార్మికులు




పనిచేస్తున్నారు. ఈ సిబ్బంది 25 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఫర్మెంటుకు నోచుకోవడం లేదు. ఈ కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించక పోవడంతో పనిచేస్తున్న క్రమంలో ప్రమాదాలు జరిగి అనేకమంది మరణిస్తున్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదని అన్నారు. 11వ పిఆర్సి నిర్ణయించిన కనీస వేతనం రూపాయలు 19,000-22,900-31,040లను కేటగిరి వారిగా ప్రయత్నాలు అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పారిశుద్ధ్య కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, శాశ్వతమైన పనులకు శాశ్వతమైన కార్మికులను నియమించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం అమలుకు నోచుకోకపోవడం లేదని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం మనోహర్, తదితరులు పాల్గొన్నారు

# బిబిఏ విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రైనింగ్

**హయత్ నగర్, ఫిబ్రవరి 24 జనం సాక్షి :** హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం, మెక్ డోనాల్డ్ కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్, తరుణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. 2024 -27 బ్యాచ్ బిబిఏ విద్యార్థులతో ఆన్ జాబ్ ట్రైనింగ్ సంబంధిత ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది. మూడు సంవత్సరాల పాటు ఆన్ జాబ్ శిక్షణను విజయవంతంగా ఎలా పూర్తి చెయ్యాలో, మెలకువలను విద్యార్థులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు, బిబిఏ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. సుబ్రహ్మణ్యం, డాక్టర్ పి. రమాదేవి,




డాక్టర్ బి. నరసింహ, డాక్టర్ ఎస్. శారా దేవి, బాలా నాయక్, మరియాదాస్ అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

## కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**కీసర , ఫిబ్రవరి 24(జనం సాక్షి):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి శివాలయం వద్ద బిఆర్ఎస్ సీనియర్ నేత మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గండి అంజయ్య గౌడ్ సుమారు రూపాయలు 60 వేల తో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం కీసర సీఐ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని అన్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు పోలీస్ శాఖ నుంచి తమ వంతు సహకారం అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు హరిప్రసాద్, లక్ష్మణ్ లు శివాలయం చైర్మన్ ఏనుగు రామకృష్ణారెడ్డి, మహంకాళి దేవాలయం చైర్మన్ భూమయ్య, కీసరగుట్ట డైరెక్టర్ నల్లుల కుమార్. ఎలిజాల నాగేష్ ,యాదగిరి, కొండేటి ఎల్లారెడ్డి ,రామారం బాలేష్ ,ఐలేష్ , మచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ వెంకట్ రెడ్డిని సన్మానించిన ప్రజలు



**కీసర , ఫిబ్రవరి 24(జనం సాక్షి):** నాగారం 15వ వార్డు కౌన్సిలర్ గా వారి పదవి కాలం ముగిసిన సందర్భంగా సాయి మహిమ కాలనీ అసోసియేషన్ తరుపున మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి నీ మరియు మాజీ ఎంపీపీ శ్రీమతి మాదిరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి నీ కాలనీ తరుపున సన్మానించి,చిరు సత్కారం చేసి జ్ఞాపికను అందజేయడం జరిగింది. అనంతరం మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,అభినందించారు.



# ఒగ్గుడోలు కళా నైపుణ్యాభివృద్ధి...సజీవం

## 26న వేములవాడ పుణ్యక్షేత్రంలో ప్రదర్శన.

**తాండూరు ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం భాషాసాంస్కృతిక శాఖ చండీశ్వర ఒగ్గుకళా సేవా సమితి,శ్రీ మల్లిఖార్జున ఒగ్గుకళా సేవా సమితి సంయుక్త నిర్వహణలో ప్రజాకళల పరిరక్షణలో భాగంగా ఆదివారం ఒగ్గుడోలు నైపుణ్యాభివృద్ధి కార్యశాల యాలాల మండలం, యెన్కెపల్లి గ్రామసమీపంలోని మల్లన్న ఆలయ ప్రాంగణం వేదికగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా బాల, కోడెఒగ్గులు నిత్యం నిర్విరామ, కఠోర శిక్షణ తీసుకుంటూ ముందడుగు వేస్తున్నారు. జాడియలక్ష్మి, అల్లిరాణి, గొల్లభామ, కోలాటం, కడెం, కోడెల స్తంభం, రెక్కలగుఱ్ఱం, రాట్నం, శివముద్ర, కృష్ణావతారం, నరసింహావతారం, త్రిషూల తోరణం, కమాన్, శ్రీశైల పర్వతం మొదలైన విన్యాస ప్రక్రియలను అభసిస్తున్నారు. వారంరోజుల ఈ కార్యశాలలో నేర్చుకున్న విద్యను ఈ నెల 26వ తేది మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా వేములవాడ పుణ్యక్షేత్రంలో లోకాలనేలే అయ్యకు ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహించు సాంస్కృతిక నీరాజనం శివార్చన కార్యక్రమంలో ప్రదర్శిస్తారు.. ఈ సందర్బంగా తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖకు, మా సంచాలకులు డాక్టర్ హరికృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన

# హామీల అమలు కోసం ఉద్యమించాలి

- **ఎన్‌పిఆర్‌డి 15వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ**



**కాప్రా ఫిబ్రవరి 24 (జనం సాక్షి ) :** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం,స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటలు ఉధృతం చేస్తామని,ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్షులు కే వెంకట్ పిలుపునిచ్చారు. భాస్కరరావు భవనం వద్ద ఎన్‌పిఆర్‌డి 15వ ఆవిర్భావ దినోత్సవంసందర్బంగా జెండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షులు కె చంద్ర మోహన్ చేశారు. ముఖ్యఅతిథిగా ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్షుడు కె వెంకట్ పాల్గొని మాట్లాడుతూ జాలి, దయ, కరుణ మాకొద్దు, మా హక్కులు మాకు కావాలి అంటూ దేశ వ్యాప్తంగా వికలాంగు లను ఐక్యం చేయడానికి 2010ఫిబ్రవరి 21-22 తేదీల్లో ఎన్‌పిఆర్‌డి కలకత్తా పట్టణంలో ఏర్పడిందని,ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం వికలాంగులను సమీకరించి పోరా టాలు చేస్తుందని అన్నారు. పార్లమెంట్ వేదికగా వికలాం గుల సమస్యలను చర్చించి అనేక సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేసిందని అన్నారు. 2016 ఎన్‌పిఆర్‌డి చట్టం సాధన, అంత్యోదయ రేషన్ కార్డ్స్,రైల్వేలో సౌకర్యా లు, సామూహిక ప్రాంతాలు అవరోధ రహితంగా మార్చ డం, నేషనల్ ఇన్స్టిట్యూట్ విలీననికి వ్యతిరేకంగా పోరాటా లు చేసి విజయాలు సాధించిందని అన్నారు.మహిళా వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం సమరశిల పోరాటాలు చేసిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందుతున్నాయని అన్నారు. పెన్షన్ పెంపుతో పాటు స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని బడ్జెట్ను సవరించి 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శి కడలి నాగలక్ష్మి మాట్లాడుత ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రవేట్ పరిశ్రమలలో వికలాంగులకు 5శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 21నుండి 27 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘం ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తాన్ రమేష్,జిల్లా కమిటీ సభ్యులు షైన్ బేగం,జి బాలయ్య, ఎస్ రమేష్, శివ , నాగరాజు, కృష్ణ, మోజేశ్, శ్రీను, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రుల పాదపూజ మహోత్సవం

**హయత్ నగర్ ఫిబ్రవరి 24 జనం సాక్షి :** ఆదిభట్ల లోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారము తల్లిదండ్రుల పాద పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి వారికి, వారి పిల్లల చేత శాస్త్ర యుక్తంగా పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ పేరేంటిగ్ ఆవశ్యకతను తల్లిదండ్రులకు తెలియజేశారు. పి పి టి ప్రజెంటేషన్ ద్వారా సరైన పద్ధతిలో పిల్లల పెంపకాన్ని చేసే తల్లిదండ్రులకు, వారి పిల్లలు ఏ విధంగా వారి కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తారో సవివరంగా వివరించారు. తల్లిదండ్రులకు తమ చిన్నారులు పాదపూజ చేసి, పూలదండలు, శాలువాలతో సత్కరించి, వారి దీవెనలు అందుకున్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు చేపట్టిన వినూత్న కార్యక్రమాన్ని తల్లిదండ్రులు ఆస్వాదించడమే కాక, వారి అమూల్యమైన అభిప్రాయాలను తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల నైతిక విలువలు, కుటుంబం ప్రాముఖ్యతను తెలుసుకుంటారని అన్నారు. తల్లిదండ్రులకు పిల్లల పెంపకం పట్ల సదవగాన కలిగించినందుకు పాఠశాల యజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సతీష్, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్స్ మంగళ గౌరీ, హుస్సేన్, డిన్స్ మైపాల్ రెడ్డి, సాయికుమార్, ప్రవీణ్, వైస్ ప్రిన్సిపల్ వాహిని, ఇన్చార్జులు సాగర్, గణేష్, రమేష్, సుధాకర్, యాదగిరి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# భూగర్భ డ్రైనేజ్ పనులను వెంటనే ప్రారంభించాలి

**కొప్పుల నరసింహారెడ్డి**

**హయత్ నగర్, ఫిబ్రవరి 24 జనం సాక్షి :** హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్బి జలమండలి కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తో డివిజన్ కు సంబంధిత ఏ ఈ లతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి సమస్యలను తెలియజేశారు. వేసవి కాలం దృశ్య రిపేర్ లో ఉన్న హ్యాండ్ బోర్లను, టెండర్ అయ్యి శాంక్షన్తో ఉన్న భూగర్భ డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంద్రానగర్ కాలనీ లోని వేసవికాలంలో ప్రత్యేకంగా ఉపయోగించే హ్యాండ్ పంప్ బోర్లను వెంటనే రిపేరు చెయ్యాలని అన్నారు. నిత్యం పొంగుతూ కాలనీ వాసులకు ఇబ్బందికరంగా ఎదురవుతున్న సమస్యను ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ లైన్లను కూడా నూతనంగా నిర్మించాలని అన్నారు. నాగార్జునసాగర్ నుండి రోజువారీగా మనం తాగుతున్న నీటిని ఏవిధంగా అయితే వివిధ గ్రామాల నుండి మన వరకు చేరుకుంటున్నాయో, అదేవిధంగా డ్రైనేజ్ వ్యవస్థను కూడా ఒక కాలనీ నుండి మరొక కాలనీ మీదిగానే వెళుతుందని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసుకునే కాలనీలు, అపార్ట్మెంట్లను ప్రస్తుతమున్న డ్రైనేజీ లైన్లలో కనెక్టివిటీని ఇవ్వకుండా చేయడం సరికాదని అన్నారు. లక్షల రూపాయలతో పర్మిషన్లు తీసుకొని నిర్మించుకునే నూతన భవనాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు వారు తెలియజేశారు. కాలనీ లలో పొంగి పొర్లుతున్న మ్యాన్ హోల్స్ కవర్లను, తాగునీటి సప్లై లో కొన్ని కాలనీలకు లో ప్రెషర్ సమస్యను వెంటనే సరి చేసి సమస్యలు తలెత్తకుండా చెయ్యాలని వారు అధికారులకు తెలియజేశారు.



## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి ప్రసంగాన్ని వీక్షిస్తున్న అధికారులు, రైతులు

**కొడంగల్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి):** కొడంగల్ మండల పరిధిలోని పర్సాపూర్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు 19వ విడత ఆర్థిక సాయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ బీహార్ లోని భాగల్పూర్ లో జరిగిన కార్యక్రమంలో విడుదల కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ సిబ్బంది అలాగే అధిక సంఖ్యలో రైతులు పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్, కొడంగల్, బొంరాస్ పేట్ ఏఓ తులసి, దుద్యాల్ ఏఓ హిమబిందు, దౌల్తాబాద్ ఏఓ లావణ్య,కొడంగల్ ఏఈఓ లు రాజు రాథోడ్, ఐజాక్, దేవేందర్,పావని తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా భవాని లింగేశ్వరుడు రుక్మిణి పాండురంగం అట్టహాసంగా తాగిన కల్యాణోత్సవం

**మోమిన్ పేట ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** మోమిన్ పేట మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో గ్రామస్తులందరూ భజన మండలి భక్తులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో అంగరంగ వైభవంగా భవానీ లింగేశ్వరుడు రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవానికి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి వై రామచంద్ర రెడ్డి వై గోపాల్ రెడ్డి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీనివాస్ గుప్తా దంపతులకు కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎం శ్రీనివాస్ రెడ్డి రామ్ చంద్ర రెడ్డి అనంతరెడ్డి బాల్ రెడ్డి నవీన్ రెడ్డి రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల భక్తులు వేలాదిగా తరలివచ్చారు



## ఆర్థిక ఫలితాలు ప్రకటించిన గ్లోబ్ టెక్స్ టైల్స్

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** టెక్స్ టైల్ రంగంలో అగ్రగామి సంస్థ గ్లోబ్ టెక్స్ టైల్స్ గత డిసెంబర్ 31తో ముగిసిన మూడో త్రైమాసికం, తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను విడుదల చేసినట్లు గ్లోబ్ టెక్స్ టైల్స్ చైర్మన్, ఎండీ భావిక్ పారిఖ్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆదాయం నికర లాభంలో ఆకట్టుకునే వృద్ధిని కంపెనీ నమో దు చేసిందన్నారు. గత త్రైమాసికంలో ఆదాయం రూ.10,367.19 లక్షల నుండి 46.2 శాతం పెరిగి రూ.15,159.21 లక్షలకు చేరుకుందన్నారు. నికర లాభం రూ.189.55 లక్షల నుంచి 53.7 శాతం పెరిగి రూ.291.42 లక్షలకు చేరిందన్నారు. తొమ్మి ది నెలల్లో ఆదాయం 20.8 శాతం పెరిగి రూ. 35,095.74 లక్షల నుంచి రూ.42,397.79 లక్షల కు పెరిగిందన్నారు. నికర లాభం 56.6 శాతం పెరిగి రూ.943.55 లక్షలకు చేరడం కంపెనీ స్థిరమైన వృద్ధి వేగాన్ని ఎత్తిచూపిందన్నారు.



# రైతులకు అండగా ఉంటా

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** దుండిగల్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 453, 454 వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు తాను అండగా ఉంటానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ హామీ ఇచ్చారు. సోమవారం సర్వే నెంబర్ 453, 454 లలో భూములను స్వాధీనం చేసుకుంటున్నట్లు ప్రభుత్వం ఏర్పాటుచేసిన బోర్డులను నిరసిస్తూ దుండిగల్ వార్డు కార్యాలయంలో రైతులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం సాగు కోసం నిరుపేద రైతులకు కేటాయించిన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలకతీతంగా రైతుల కోసం తాను పోరాటం చేస్తానన్నారు. రైతుల భూములను చట్టపరంగా రక్షించుకునేందుకు కృషి చేస్తానన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, శంబిపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్, ఆనంద్, మాజీ ఎంపీటీసీ బండారి మహేష్, వెంకటేష్, స్థానిక నాయకులు వీరస్వామి, వెంకట్, శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**కూకట్ పల్లి పిబ్రవరి 24(జనంసాక్షి ):** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సందర్శించారు. సోమవారం పాఠశాలలో ని ఏ1వన్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్ ను జిల్లా విద్యాధికారి విజయ కుమారితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు సిలబస్ వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు చదువు గొప్పతనం వివరించి, వారిలో ఆత్మస్థైర్యం నింపారు.కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ, పిఎస్ హెడ్మాస్టర్ అనుసూయ, ఏఎంఓ రవీందర్ రాజు,ఏఏపిసి స్కూల్ చైర్మన్ దుర్గాభవాని, ఉపాధ్యాయులు మోహన్ రావు,సీతాలక్ష్మి,సిద్దయ్య, విటల్ గౌడ్,శ్రీనివాస్,కిరణ్మయి, విజయలక్ష్మి,సుధారాణి,గోవిందు,గొడుగు శ్రీనివాస్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉపాధి మార్గాలు ఎంచుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



**మోమిన్ పేట ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** యువతకు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉపాధి మార్గాలు ఎంచుకోవాలి అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సోమవారం వికారాబాద్ పట్టణం ఆలంపల్లి రోడ్లో వికారాబాద్ మండలం పులుసు మామిడి గ్రామానికి చెందిన ఆడేం శ్రీనివాస్ ఏషియన్ ఫార్మర్స్ మంజుల దుకాణాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, గోపాల్లి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డిలిమండల కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగల్ల అశోక్లి, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్లి, నాయకులు గాండ్ల మల్లికార్జున్, గౌస్, సుభాన్ రెడ్డి, షఫీలితదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- అంబేద్కర్ అభయస్తం ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షలు ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్



**తాండూరు ఫిబ్రవరి 24(జనంసాక్షి)**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం సిపిఎం తాండూర్ నియోజక వర్గ పార్టీ ఆధ్వర్యంలోఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు కే శ్రీనివాస్, యు.బుగ్గప్ప మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు ఇచ్చిన హామీలు ఇంత వరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అదే విధంగా దళితులకు దళిత బందుకు బదులుగా అంబేద్కర్ అభయస్థం పేరుతోనే ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షలు ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చి 15 లక్షలు రూపాయలు ఇంటి నిర్మాణం కొరకు ఇవ్వాలని ,రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని రైతుబంధు వేయాలని, రేషన్ కార్డ్ ఉన్న ప్రతి మహిళ కి మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు 2500 రూపాయలు అకౌంట్లో వేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలని మోసం చేస్తున్నారు. వృద్ధులకు పెన్షన్ 4000 రూపాయలు ఇస్తామని వికలాంగులకు, 6000 రూపాయలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, గ్యాస్కు సబ్సిడీ డబ్బులు పడటం లేదు. ప్రజలందరికీ గ్రామాలలో అర్హులచన వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. వాటి నిర్మాణానికి 15 లక్షలు కేటాయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భవిష్యత్తులో ప్రజలందరూ సిపిఎం పార్టీ చేసే పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నర్సిములు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలకు గురవుతున్న వాహన చోదకులు**



**తలకొండపల్లి ఫిబ్రవరి 24(జనంసాక్షి):** ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం,అధికారుల నిర్లక్ష్యం కారణంగా,కొత్తగా రోడ్డు వేసిన సంతోషం లేకుండా పోయింది తలకొండపల్లి మండల వాసులకు.మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సిసి డబుల్ రోడ్డు,డ్రైనేజీ నిర్మించారు.రోడ్డు వేసే ముందు విద్యుత్ స్తంభాలను పక్కకు జరిపి ప్రణాళిక బద్దంగా పనులను చేపట్టాలి.కానీ ఇక్కడ ఆర్ అండ్ బి అధికారులకు విద్యుత్తు శాఖ అధికారుల సమన్వయ లోపం వలన విద్యుత్ స్తంభాలను పక్కకు జరపకుండానే,అలాగే ఉంచి సీసీ రోడ్డును వేశారు.రోడ్డు విశాలంగా మారిన మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండటం వలన ట్రాఫిక్ సమస్యతో పాటు తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజల రవాణా సౌకర్యార్థం ప్రభుత్వాలు రోడ్లు నిర్మించిన అధికారుల నిర్లక్ష్యం వలన రోడ్డు వెడల్పు జరిగిన వాహనదారులకు ఎలాంటి ప్రయోజనం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు,గ్రామ పంచాయితీ అధికారులు,ఆర్ అండ్ బి అధికారులైన సమన్వయంతో స్పందించి విద్యుత్ స్తంభాలను రోడ్డు మధ్య నుండి పక్కకు తొలగించినట్లయితే రోడ్డు వాహనదారులకు ఉపయోగపడుతుందని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఏర్పుమళ్ళ నుండి శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు



**బొంరాస్ పేట, (జనం సాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన 12 మంది శివ స్వాములు గత 41 రోజుల పాటు నిష్ట నియమాలతో శివమాల ధారణ ధరించి స్థానిక శివాలయంలో ఇరుముడులు కట్టుకొని శివాలయం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఊరేగింపుగా గ్రామ వీధుల గుండా బయలుదేరి శ్రీశైల దేవస్థానానికి వాహనాల్లో తరలి వెళ్లారు.గ్రామస్తుల అధిక సంఖ్యలో హాజరై శివ స్వాములను సాగనంపారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంకటయ్య, వెంకట్ రాములు,బిచ్చప్ప,నరేష్, మహేందర్, కృష్ణ, అశోక్, నర్సింలు, శివ తదితరులు పాల్గొన్నారు.



## వ్యూసోనిక్-విశాల్ పెరిఫెరల్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** విజువల్ సొల్యూషన్స్ విభాగంలో లీడింగ్ గ్లోబల్ ప్రొవైడర్గా ఉన్న వ్యూసోనిక్ కార్పొరేషన్ ఏపీ, తెలంగాణతో పాటు డిజిటల్ స్పేస్లో బలోపేతం అవడంపై దృష్టి పెట్టినట్లు వ్యూసోనిక్ ఇండియా ఐటీ బిజినెస్, సేల్స్, మార్కెటింగ్ డైరెక్టర్ సంజయ్ భట్టాచార్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దీనిలో భాగంగా విశాల్ పెరిఫెరల్స్ తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుందన్నారు. వ్యూసోనిక్ డిస్ ప్లే బిజినెస్ మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఇది ఉపయోగ పడు తుందన్నారు. అటు, ఎక్స్లెన్స్, కస్టమర్ సెంట్రిక్ విధానం పట్ల నిబద్ధతతో ఉన్న సంస్థగా విశాల్ పెరిఫెరల్స్ గుర్తింపు పొందిందన్నారు. ఇప్పుడిది ఏపీ, తెలంగాణలో వ్యూసోనిక్కు సంబంధించిన విభిన్నమైన మానిటర్ పోర్ట్ ఫోలియోకు భాగస్వామిగా వ్యవహరించనుందన్నారు. వ్యూసోనిక్ మానిటర్లను ఇప్పుడు విశాల్ పెరిఫెరల్స్ రిటైల్ స్టోర్లో లైవ్ డెమాన్ స్ట్రేషన్ కోసం అందుబాటులో ఉంచుతారని, అలాగే వీటిని VishalPeripherals.com వెబ్ సైట్ ద్వారా కొనుగోలు చేయొచ్చన్నారు.

# ఉపాధిహామీ పనులపై కొరవడిన పర్యవేక్షణ

## వేధిస్తున్న సిబ్బంది కొరత

- గ్రామపంచాయతీలు 47 ఫీల్డ్ అసిస్టెంట్లు 15 మంది,టెక్నికల్ అసిస్టెంట్లు నలుగురు
- పని భారంతో సతమతమవుతున్న టిఏఎఫ్ఏ కార్యదర్శులు
- నేటికీ మండల కేంద్రం, నూతన గ్రామపంచాయతీలకు ఎఫ్ఏలు లేరు



**బొంరాస్ పేట, ఫిబ్రవరి 24 (జనం సాక్షి):**
కేంద్ర ప్రభుత్వం గతంలో వలసలను గ్రామీణ ప్రాంతాల్లో తగ్గించడానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఉపాధి హామీలో జరుగుతున్న పనులను పర్యవేక్షించేందుకు సిబ్బంది కొరత వేధిస్తోంది. ఉమ్మడి మండలంలో మొత్తం 47 గ్రామపంచాయతీలకు మొత్తం 16 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారు.



పిల్ట్ అసిస్టెంట్లు పని చేస్తున్న గ్రామాల వివరాలు గతంలో బొంరాస్ పేట మండలంలో 26 గ్రామపంచాయతీలు ఉండగా ఐదు సంవత్సరాల క్రితం ప్రభుత్వము తాండాలను గ్రామపంచాయతీలుగా మార్చడంతో మొత్తం 47కు సంఖ్య పెరిగింది.ఇటీవల ప్రభుత్వం మరో మూడు గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడంతో గ్రామ పంచాయతీల సంఖ్య 50కి పెరిగింది. ఏర్పుమళ్ళ, గౌరారం, లగచర్ల, దుద్యాల, ఈర్లపల్లి, చిల్ముల్ మైలారం, నాజ్ ఖాన్పల్లి, మదనపల్లి, రేగడి మైలారం, దుప్చర్ల, కొత్తూరు, వడిచర్ల, సాలిండాపూర్, బురాన్ పూర్, ఎన్కేపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో మొత్తం 16 మంది పనిచేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో సీనియర్ మేట్లతోనే పనులు కొనసాగిస్తున్నారు.

**టెక్నికల్ అసిస్టెంట్లకు పెరిగిన పని భారం**

మండలంలో 47 గ్రామపంచాయతీలకు గాను నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లు ఒక్కొక్కరికి 12 గ్రామాల చొప్పున కేటాయించడంతో కూలీలు చేసిన పనులకు కొలతలు తీసుకోవడం కార్యాలయానికి వచ్చి కొలతల ప్రకారం హాజరును పరిశీలించి కూలీలకు సంబంధించి మస్టరులలో వేతనాలు చెల్లించేందుకు ఆన్లైన్ పేమెంట్ చేయించడం వంటి పనులతో సతమతం అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయాలని ఆయా గ్రామాల ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

**ఖాళీగా ఉన్న ఏపీవో పోస్ట్**

ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో ఏపీఓ కీలక బాధ్యతలు వహించాల్సిన పోస్టు గతంలో ఏపీవోగా పనిచేసిన మల్లికార్జున్ యాదవ్ బదిలీ కావడంతో ఈసిగా కొనసాగుతున్న ఇలియాస్కు ఇన్చార్జి ఏపీవోగా బాధ్యతలు అప్పగించారు.

47 గ్రామపంచాయతీలకు 16 మంది ఎఫ్ఏలు, నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లు పని చేస్తున్నారు. నూతన గ్రామాల్లో మేట్ల సహాయంతో ఉపాధి హామీ పనులు కొనసాగిస్తున్నాము. ప్రభుత్వ ఆదేశాలు వస్తే ఖాళీలు భర్త చేస్తాం.

**-ఇలియాస్ ఈసీ,ఇన్చార్జ్ ఎపివో**



ప్రభుత్వం స్పందించి వెంటనే టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేసి, ప్రస్తుతం పనిచేస్తున్న వారికి సకాలంలో వేతనాలు చెల్లించాలి.

**-అంజిలయ్య గౌడ్ ఎఫ్ఏల మండల అధ్యక్షుడు**



# అంగరంగ వైభవంగా డాక్టర్ బిఎస్ రావు మెమోరియల్ స్పోర్ట్స్





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :**
శ్రీ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బి ఎస్ రావు స్మారక స్పోర్ట్స్ మీట్(2024-2025) ను కూకట్పల్లి జోన్ పరిధి శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని సోమవారం హైదర్ నగర్ శాఖ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ వెస్ట్ జోన్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల ఎగ్జిక్యూటివ్ ఏజిఎం రవికుమార్, పార్టనర్ అడ్వైజర్ ఫర్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమ్యూనిటీ వినోద్ కుమార్ బుర్ర హాజరయ్యారు. కూకట్పల్లి జోన్ పరిధిలో ఉన్న పి త్రీ బ్రాంచ్ లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో సెమి ఫైనల్ విన్నర్స్ పాల్గొనడం జరిగింది. సీనియర్ ఇంటర్, జూనియర్ ఇంటర్ స్థాయికి సంబంధించి బాలురు మరియు బాలికల విభాగం విద్యార్థులు త్రో బాల్, వాలీబాల్, షాట్ పుట్, షటిల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడా విభాగాలలో ప్రాతినిధ్యం వహించారు. ఈ క్రమంలో ఆయా క్రీడాంశాలకు సంబంధించి విద్యార్థులంతా తమ తమ బ్రాంచీలకు ప్రాతినిథ్యం వహిస్తూ నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ కార్యక్రమం అద్భుతంగా కొనసాగి ఆహుతులను విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యారంగంలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుడుతూ ఎప్పటికప్పుడు నూతన పరిజ్ఞానాన్ని, ఆధునిక పోకడలను అనుసరిస్తూ ఎంతోమంది అత్యుత్తమ విద్యార్థుల ను దేశ భవిష్యత్తు కోసం తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ విషయాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఇతర విద్యా సంస్థల కంటే ఎంతో ముందున్నాయని, ఇది ఎన్నో సందర్భాలలో రూడీ అయ్యిందని అతిథులు రవికుమార్ తదితరులు పునరుద్ఘాటించారు. విద్యార్థులలో క్రమశిక్షణ, దేహదారుద్యం, సమయపాలన వంటి గొప్ప లక్షణాలను పెంపొందించడానికి ఎటు వంటి క్రీడా కార్యక్రమాలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆల్ ఇండియా స్పోర్ట్స్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్, కూకట్పల్లి జోన్ శ్రీ చైతన్య విద్యాసంస్థల బ్రాంచీల ప్రిన్సిపాల్ లు, జోనల్ పి ఈ టి మధు, ఆయా కళాశాలల విద్యార్థులు, లెక్చరర్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేతకాక, అక్కసుతోనే సుధీర్ రెడ్డి విమర్శలు

- **గెలిపించిన కాంగ్రెస్ పార్టీని, ప్రజలను వెన్నుపోటు పొడిచిన చరిత్ర...!**
- **జీవో నెంబర్ 118, ఇసుక లారీలు అడ్డపై మోసం చేసింది సుధీర్ రెడ్డి కాదా..?**
- **అభివృద్ధిపై మాట్లాడే అర్హత ఆయనకు లేదు : మధుయాష్కిగౌడ్**



**హయత్ నగర్, ఫిబ్రవరి 24 జనం సాక్షి :**
కాంగ్రెస్ పార్టీ టికెట్ మీద గెలిచి, గెలిపించిన ప్రజలను, కాంగ్రెస్ పార్టీని వెన్నుపోటు పొడిచిన నీతి, నిజాయితీ లేని నీతిమాలిన వ్యక్తి ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ విమర్శించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు విషయంలో ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు నేపథ్యంలో మధుయాష్కీ గౌడ్, జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, స్టాండింగ్ కమిటీ మెంబర్ సుజాత నాయక్, కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి లతో కలిసి వనస్థలిపురం పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నానని, మూసిలో బురద తీస్తానని, కాంగ్రెస్ కు వెన్నుపోటు పొడిచి టిఆర్ఎస్ లో చేరాడని.. మూసి కార్పొరేషన్ చైర్మన్ గా సుధీర్ రెడ్డి చేసిందేమీ ఏమి లేదన్నారు. తిరిగి కాంగ్రెస్ లో చేరేందుకు ఢిల్లీలో అధిష్టానం దగ్గర చక్కర్లు కొట్టడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళ్ళ, వేళ్ళపడడం చేశాడని విమర్శించారు. జీ వో 118 పేరుతో ప్రజలకు పనికిరాని డాక్యుమెంట్ చేతిలో పెట్టి ప్రజలను మోసం చేసిన చరిత్ర సుధీర్ రెడ్డిది, అప్పటి ప్రభుత్వానిదని విమర్శించారు.

అభివృద్ధి చేతకాక, హామీలతో ప్రజలను మోసం చేసి అసమర్థతతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం కోసం తీసుకువచ్చిన జీఓ నం.118 వల్ల సమస్య తీరక, బ్యాంకు లోన్లు రాక, ఇంటి అనుమతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయంలో సుధీర్ రెడ్డి ప్రజలను మోసం చేసింది నిజం కాదా..? ఓట్లు వేయించుకొని వెన్నుపోటు పొడిచినట్లు కాదా..? అని ప్రశ్నించారు.ఇసుక లారీల అడ్డాను టీజీఐఐసీ స్థలంలోకి తరలించి ఉచితంగా పార్కింగ్ సదుపాయం కల్పిస్తామని లారీ యజమానులకు చెప్పిన సుధీర్ రెడ్డి ఇప్పుడు ప్రైవేటు వారికి ఆ స్థలాన్ని కేటాయించి లారీ యజమానులను మోసం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హాయంలోనే పార్కింగ్ టెండర్లు పిలవటం... ఆ టెండర్లో సుధీర్ రెడ్డి కి చెందిన అనుచరుడితో టెండర్ వేయించింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. గతంలో జోనల్ కమిషనర్ ను నీ పొదుపు ఆజ్ఞలో పెట్టుకున్నావు. ఇప్పుడు అలా కుదరకపోవటంతో జోనల్ కమిషనర్ పై ఆరోపణలు చేస్తున్నావు. జోనల్ కమిషనర్ ప్రతి డివిజన్, కాలనీలో తిరుగుతూ ప్రతి సమస్య ను పరిశీలించిన తరువాతే నిధులు మంజూరు చేస్తున్నారు. గతంలో ఎనాడైనా జోనల్ కమిషనర్, అధికారులను ప్రజల్లో తిరగనిచ్చారా..? అక్కసుతోనే ఎమ్మెల్యే ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నెలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన నందీశ్వరాలయం

**యాచారం, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :**
యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో కొలువైన నందీశ్వరుని బ్రహ్మోత్సవాలకు నందీశ్వర మహాక్షేత్రం ముస్తాబవుతుంది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో జోరుగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఏడు అడుగుల మహానంది శివలింగం అమ్మవారి విగ్రహాలు ఎంతో ఆకర్షణీయంగా అలంకరిస్తారు బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబవుతుంది.మూడు రోజులపాటు జరిగే జాతరకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ అనువంశి ధర్మకర్త పల్లా జయేందర్ రావు తెలిపారు. రోజులపాటు ఘనంగా నిర్వహించినట్లు నిర్వహిస్తారు.28 తేదీ నాడు శుక్రవారము ఉదయం6-00 గం॥లకు రథోత్సవము, అభిషేకాదులు, శ్రీ పార్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, అష్టదిక్పాలక బలి,



ముగింపు పూజ, అన్నదానము వివిధ కార్యక్రమాలు అంగర వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు.

# నార్సింగ్‌లోని ఓ ఫర్నిచర్ గోదాంలో అగ్నిప్రమాదం



**రాజేంద్రనగర్, (జనంసాక్షి) :** నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ లోని ఓ ఫర్నిచర్ గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఫర్నిచర్ గోదాంలో ఉవ్వెత్తున మంటలు ఎగిసి పడడంతో దట్టమైన పొగలు అలముకున్నాయి. వెంటనే దాని పక్కనే ఉన్న అపార్ట్మెంట్ వరకు మంటలు వ్యాపించడంతో భయాందోళనకు గురైన అపార్ట్మెంట్ వాసులు తాత్కాలికంగా బకెట్లతో మంచినీటిని చల్లి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న నార్సింగ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి అగ్నిమాపక ఫైర్ అధికారులు సిబ్బందితో కలిసి మంటలను ఆర్పేందుకు అవిశ్రాంతంగా శ్రమించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణం నష్టం జరగకపోవడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు.ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జ్యోతి రాజేష్ రెడ్డిల పెళ్లిరోజు వేడుకలు



**బొంరాస్ పేట, (జనంసాక్షి) :** మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జ్యోతి రాజేష్ రెడ్డి దంపతుల పెళ్లిరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు గౌడ్ తో పాటు పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, నాయకులు అంజిల్ రెడ్డి,వెంకట్ రాములు గౌడ్,నరసింహనాయుడు, రామచంద్రారెడ్డి, మల్లేష్, దేశ్యా నాయక్, మల్లికార్జున్, కిష్టప్ప తదితరులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## మతసామరస్యాన్ని కాపాడుకోవాలి:ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** మతసామరస్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డి పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద నూతనంగా నిర్మించనున్న మజీద్ ఈ మహబూబ్ నీసా బేగం, మహబూబా అత్తరి మసీదుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వమత సారమే మానవ జీవన విధానం అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సర్వ మతాల సముదాయమన్నారు. అల్లా దయతో నిర్మాణం త్వరలో పూర్తి కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, శంబిపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్, ఆనంద్, మాజీ ఎంపిటిసి బండారి మహేష్, వెంకటేష్, మైనారిటీ నాయకులు మహమ్మద్ అలీ నాయర్, చర్చిగాగిల్లాపూర్ టిఆర్ఎస్ మైనార్టీ ప్రెసిడెంట్ రహత్ అలీ, మేడ్చల్ జిల్లా ఉర్దూ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ నసురుద్దీన్ ఖాద్రి, ఖాజీ మహమ్మద్, చాంద్ భాషా, శంషుద్దీన్, మహమ్మద్ జాకీర్, మహమ్మద్ ఇనాయత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సినిమాలకు వాడే సెట్టింగ్‌లో అగ్ని ప్రమాదం



**శంషాబాద్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి సాతాంరాయిలోని అభిషేక్ స్టూడియోలోని పలు సినిమా షూటింగ్ కోసం వినియోగించే సెట్టింగులో సోమవారం అగ్నిప్రమాదం జరిగింది. మీరాయి సినిమా హిరో తేజ సజా, హిరో రవితేజ సినిమాలకు వాడిన సినిమా సెట్టింగ్ పూర్తిగా ఖాళీ బూడియింది. ఫైర్ ఇంజన్ రావడం ఆలస్యం కావడంతో సినిమాలకు వేసే సెట్టింగ్లు బూడిదయ్యాయి.

## కేఎల్ఆర్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శామీర్ పేట (జనంసాక్షి) :** పూర్వ కేఎల్ఆర్ జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులలో 2012 - 2014 విద్యాసంవత్సరానికి సంబంధించి విద్యనభ్య సించిన సైన్స్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థిని విద్యార్థులు "మరుపురాని తీపి జ్ఞాపకాలు" అనే పేరుతో 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రస్తుత విద్యార్థిని విద్యార్థులు చెడుదారి పట్ట కుండా విద్య యొక్క ఆవశ్యకతతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.ఈ కార్యక్రమా నికి పూర్వపు కేఎల్ఆర్ కాలేజీకి చెందిన 2012 -14 సంవత్సరానికి సంబంధించిన సైన్స్ విద్యార్థిని విద్యార్థులు, అప్పటి అధ్యాపక బృంధం హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో పూర్వ ఉపాధ్యాయ,విద్యార్థులు పాల్గొన్నారు.